# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 13-11-2025 | పేజీలు : 8





## పేద ధనిక తేడా లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**-భవిష్యత్తులో మంచి వైద్యులుగా నిలబడాలి -వరంగల్ ఎంపీ కడియం కావ్య**

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి):

పేద ధనిక తేడా లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని భవిష్యత్తులో మంచి వైద్యులుగా నిలబడాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు నిర్వహించిన వైట్ కోట్ సెర్మనీలో భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తాను కూడా వైద్య విద్యనభ్యసించి 8 సంవత్సరాలు పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ వైద్య సేవలకు మీ దగ్గరకు వచ్చే ప్రజలకు ప్రేమతో వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ ప్రాంతానికి వైద్య కళాశాల మణిహారమని మీరు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. సిన్సియర్ గా పని చేసి ప్రజలకు వ్యాధి తగ్గించి మంచి పేరున్న వైద్యులని పేరు సాధించాలని స్పష్టం చేశారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో మంచి అనుభవాన్ని పొంది ప్రత్యేక వైద్యులుగా నిలవాలని తెలిపారు. భూపాలపల్లి లో చదివామన్న మంచి పేరు కళాశాలకు, ఈ ప్రాంతానికి తీసుకురావాలని సూచించారు.

మిగతా 6లో...




# మేడారం అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**- నాణ్యతలో రాజీపడేది లేదు..తేడా వస్తే ఉపేక్షించేది లేదు**

**- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచారపౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క, ఎస్సి,ఎస్టీ,గిరిజన సంక్షేమ శాఖలమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజులకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరిష్ పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖలమంత్రి సీతక్క, ఎస్సి,ఎస్టీ,గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

మిగతా 3లో...

## నగరంలో ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల పర్యటన

**- ముంపు ప్రాంతాల, నాలా స్థితిగతులను పరిశీలించిన ప్రతినిధుల బృందం**



2 లో..

## బచ్చన్నపేట మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం బచ్చన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు తనిఖీ లు నిర్వహించారు.

2 లో..



# నగరంలో ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల పర్యటన

**- ముంపు ప్రాంతాల, నాలా స్థితిగతులను పరిశీలించిన ప్రతినిధుల బృందం**



**వరంగల్ సిటీ, నవంబర్ 12(ప్రజాజ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో చాలా ప్రాంతాలు ముంపుకు గురయి ఆస్తి నష్టం జరిగిన నేపథ్యంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడిబి) ప్రతినిధుల బృందం కలిసి బుధవారం బల్దియా పరిధి హన్మకొండ లోని లష్కర్ సింగారం, వరంగల్ పరిధి లోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో నాలా స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడిబి)ప్రతినిధి జితేంద్ర వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి చర్యలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రపంచంలోని చాలా దేశాల్లో వరద ముంపు ప్రకృతి విపత్తులు జరిగినపుడు ఆర్థిక పురోగతి అందించడానికి కృషి చేస్తుందని, ఐదు, పది సం.ల కోసం చేపట్టాల్సిన చర్యలను ఏ డి బి స్థానిక సంస్థలకు సూచిస్తుందని, విపత్తుల ద్వారా దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించడంతో పాటు స్థానికులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు చేపడుతుందని అన్నారు. నాలా పక్కన నివాసం ఉంటున్న ప్రజలు వరదల వల్ల ఏవిధంగా ప్రభావితం అయ్యారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కుడా) మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బల్దియా, ఇరిగేషన్ , కుడా రెవిన్యూ విభాగాల అధికారులతో మాట్లాడి వరద వల్ల ప్రభావితం ఐన ప్రాంతాలు జరిగిన నష్టం తాలూకు సమాచారాన్ని అందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయా విభాగాలు సమగ్ర సమాచారాన్ని అందించాలని వరదల వల్ల నష్టంతో పాటు ప్రజల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని ఇందుకోసం అన్ని అంశాలు పరిగణ లోకి తీసుకొని ఏడిబి ద్వారా తగు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇరిగేషన్ డి ఈ లు హర్షవర్ధన్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎస్సై సాకాపురం దివ్య

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోర్టులో ఈనెల 15న నిర్వహించే లోక్ అదాలత్ ను కొత్తపల్లి గోరి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సాకపురం దివ్య సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీలు, చెక్ బౌన్సు, తగాదాలు తదితర కేసులు పరిష్కారమవుతాయని ఆమె పేర్కొన్నారు.

## కాబోయే పెళ్లి కూతురుకు చీరే శారీలు పెట్టి ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 12 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగాల కొమురయ్య కూతురు ప్రవళిక వివాహం సందర్భంగా బుధవారం ముందస్తుగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శు భాకాంక్షలు తెలిపి చీరే, సారెలు పెట్టి, ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిది లేతకుల మధుకర్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు ఐరెడ్డి వెంకన్న, బొమ్మినేని సురేందర్ రెడ్డి, రవి, గబ్బేట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పోలీస్ పిఆర్ఓ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేట మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం బచ్చన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు తనిఖీ లు నిర్వహించారు. తమ్మడపల్లి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనాలని, ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం తెచ్చిన రైతులు కూడా వారి ధాన్యన్ని ఆరబెట్టుకొని తేమ శాతం రాగానే త్వరగా కొనుగోలు అయ్యేలా కేంద్రాలలోనే అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకుల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించని కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయని వారిపై చర్యలకు ఆదేశించారు. కేజీవీబీ కి వెళ్లి మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నరా అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతికి సంబందించి సిలబస్, పరీక్షలకు సంబందించిన యాక్షన్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుంది మెనూ ప్రకారమే పెడుతున్నరా అని అడిగారు. పదవ తరగతి పరీక్షలకు ఇప్పటి నుండే ఒక షెడ్యూల్ పెట్టుకొని చదవాలని బాగా చదివి మార్కులు తెచ్చుకుంటేనే జిల్లాకి మంచి పేరు వస్తుందని విద్యార్థులకి తెలిపారు. బాగా తినాలని, చదువు ను, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయద్దన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అన్ని పరీక్షలు చేశారా లేదా అని ప్రిన్సిపల్ ని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ సి ని సందర్శించి ముందుగా స్టాఫ్ హాజరును, అలాగే వివిధ రకాల టీకాల, మందుల నిల్వలను పరిశీలించారు. చలి తీవ్రత నేపథ్యంలో ఓపికి వచ్చే ప్రతీ ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలనీ సూచించారు. పెషేంట్ లతో మాట్లాడి పీహెచ్ సి లో అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. డాక్టర్ లు సమయానికి వస్తున్నారా బాగా చూస్తున్నారా భోజనం ఎలా ఉంటుంది అని రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, సివిల్ సప్లై , మార్కెటింగ్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభం వద్ద పొంచి ఉన్న ప్రమాదం

**విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోండి**

**నల్లబెల్లి/నవంబర్ 12( ప్రజాజ్యోతి ):**నల్లబెల్లి మండలం సర్దార్ వల్లభాయ్ పటేల్ కాలనీలో కరెంట్ స్తంభం వద్ద ప్రమాదకర పరిస్థితి నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గద్దె సారయ్య ఇంటి వెనుక గోడ పక్కన పిచ్చి చెట్లతో పాటు పెరిగిన కట్ల తీగలు కరెంటు స్తంభాన్ని పూర్తిగా చుట్టిపెట్టి, విద్యుత్ తీగలను అల్లుకున్నాయి.తీవ్రమైన గాలులు వీచినా లేదా వర్షం పడినా ఈ తీగలు కరెంటు లైన్లపై రాపిడి చెందే అవకాశం ఉండడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశం కావడంతో ఎటువంటి అపశృతి జరిగే అవకాశముందనే భయం వ్యక్తమవుతోంది.వెంటనే స్పందించి కరెంట్ తీగలకు తగులుతున్న చెట్లను తొలగించి, పరిస్థితిని పరిశీలించాలని విద్యుత్ శాఖ అధికారులను కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం తలెత్తేలోపే చర్యలు తీసుకొని ప్రజలు భయం లేకుండా జీవించేందుకు సహకరించాలని కోరుతున్నారు.



# పేద విద్యార్థులకు గంట రవికుమార్ ఫౌండేషన్ అండ

**- విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు**




**వరంగల్ సిటీ, నవంబర్ 12(ప్రజాజ్యోతి):**
పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు జి ఆర్ కె ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈమేరకు వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లోని ఉర్సు , శంభునిపేట, రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో చదివే సుమారు 142 మంది టెన్త్‌క్లాస్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తూ ఫౌండేషన్ నుంచి చెక్కును బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్ళపెల్లి అర్జున్ ఆధ్వర్యంలో బుధవారం ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్ లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమవంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాదు విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని గంట రవికుమార్ ఆకాంక్షించారని, చదవుకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థుల్ని ఆదుకునేందుకు తనవంతు సహకారం చేస్తానని, జి ఆర్ కె ఫౌండేషన్ కూడా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. శివనగర్ పాఠశాల టెన్త్ విద్యార్థుల ఫీజు చెల్లించేందుకు సంబంధిత చెక్కును పాఠశాల హెచ్‌ఎంలకు అందించినట్టు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 8, 9, 10వ తరగతులు చదివే పేద మరియు ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ కి శ్రీకారం చుట్టారని జి ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రంగశాయిపేట వాస్తవ్యులు మోహనాచారి, అరె కార్తీక్ మరియు ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్, పోశాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు బిడ్డ మాస్టర్ ఆఫ్ లా లో గోల్డ్ మెడల్ అందుకున్న కలకోల అనిల్

**న్యూఢిల్లీ వేదికగా అనిల్ కీ గోల్డ్ మెడల్ సత్కారం**

**వరంగల్ జిల్లా నవంబర్ 12(ప్రజా జ్యోతి):**
ఇంటర్నేషనల్ లా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ న్యూ ఢిల్లీలో గల ఈ యూనివర్సిటీలో ఎల్ ఎల్ ఎం చదువును పూర్తి చేసినందుకు న్యూఢిల్లీ లో వరంగల్ జిల్లాకు చెందిన కలకోల అనిల్ కు బంగారు పథకం తో పాటు సత్కారం లభించింది. ఈ సందర్భంగా తన తల్లి దండ్రులు కలకోల అశోక్ బాబు, రేణుక ఆనందంతో ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకోవాలన్నారు. చిన్నప్పటి నుండి కష్టపడి న్యాయవాది వృత్తిలో పేదవారికి ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉ ద్విఘ్న భరితంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ ఏడవ తేదీ నవంబర్ 2025 న న్యూఢిల్లీ లోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యం లో గోల్డ్ మెడల్ అందుకున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు సత్కారం చేయనున్నాయి. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగి పోయారు. ఈ కార్య క్రమంలో చీఫ్ గెస్ట్గా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.




# మేడారం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**- నాణ్యతలో రాజీపడేది లేదు..తేడా వస్తే ఉపేక్షించేది లేదు**

**- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచారపౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క, ఎస్సి,ఎస్టీ,గిరిజన సంక్షేమ శాఖలమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్‌పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజులకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరిష్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖలమంత్రి సీతక్క, ఎస్సి,ఎస్టీ,గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మేడారంలో కోనసాగుతున్న అభివృద్ధి పనులపై,ప్రాకారం లోపల,సివిల్ పనులు,గద్దెల ఎత్తు పెంచడం,నిర్మాణం, ప్రధాన ద్వారాలు,ఆర్చ్,4 వాచ్ టవర్లు,ప్రాకారానికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.దీనికితోడుగా గ్రీనరీ ప్లాంటేషన్ చేయాలన్నారు. కావాల్సిన గ్రానైట్ వేగవంతం గా తెప్పించుకోవాలన్నారు.మెన్,మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలని అన్నారు.మేడారంలో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి.మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్ స్టేషన్ ఏర్పాటు కు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్థక శాఖ ద్వారా 4 అధునాతన పశువధశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు.మేడారం చుట్టు ప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి,కటాక్షపూర్ బ్రిడ్జిపై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈనెల 22 న వస్తామని,నిర్దేశిత పనులు పూర్తి కావాలన్నారు.నాణ్యత లో రాజీపడేది లేదని,తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జీ,సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్ అండ్ బీ, పిఆర్ ఈఎన్ సి,ఆర్డీఓ వెంకటేష్,ప్రజాప్రతినిధులు, పూజారులు,జిల్లాఅధికారులు,ఆర్కిటెక్చర్,గుత్తేదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు 15రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని,గిరిజన పూజార్ల సూచనమేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు.వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని,25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని,భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్షాసమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.గిరిజనుల సాంప్రదాయాలకనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని,అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు.చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్రాన్ని కోరారు.అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ధేశించిన సమయంలో సమన్వయంతో పూర్తిచేయాలని అన్నారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయపద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం,ఆత్మ గౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు, మరో వారం రోజుల్లోగా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించు కోవడానికి వస్తున్నారని,వారి విశ్వాసం దెబ్బతినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తిచేస్తామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ..అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయం లోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగాట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాఊద్కు బయలుదేరారు.

# వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలి

**పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య**




**గణపురం ప్రజాజ్యోతి నవంబర్12:** వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య అన్నారు.మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మైలారం మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా కడియం కావ్య, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు మాట్లాడుతూ, ఈ సంవత్సరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని వయోవృద్ధులు ప్రపంచ కార్యాచరణను నడిపించే మార్గదర్శకులు - మన ఆకాంక్షలు %-% మన శ్రేయస్సు మన హక్కులులి అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వయోవృద్ధులు సామాజిక వ్యవస్థలో మార్గదర్శకులుగా నిలుస్తూ తరతరాల్ని స్ఫూర్తినిస్తారని ఆమె అన్నారు.అక్టోబర్ 12 నుండి 19వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 12 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న రోజు వారి కార్యక్రమాలను ప్రకటించారు. మొదటిరోజు వారోత్సవాలు ప్రారంభోత్సవ వేడుకతో మొదలై 2వ రోజువృద్ధాశ్రమాల్లో ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు, 3వ రోజువయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు,4వ రోజు వాకథాన్, సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీ, 5వ రోజు జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై, ఆరోగ్య చురుకైన వృద్ధాప్యంపై అవగహన కార్యక్రమం, 6వ రోజుగ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, చివరి రోజైన 19న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహణ ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారిని మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తం

**చెన్నాపూర్ లో రైతు క్షేత్ర దినోత్సవ వరి క్షేత్ర పర్యటనలో శాస్త్రవేత్తలు.**

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 12:** వ్యవసాయా పంటలకు నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తం క్షేత్ర దినోత్సవ భాగంగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల బుధవారం కొత్తపల్లి గోరి మండలం చెన్నాపూర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు వరి క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి జి.సారయ్య, ఏఈఓ ప్రశాంత్ రైతులు అధికారులతో కలిసి సందర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొత్తపల్లి గోరి మండలం చెన్నాపూర్ గ్రామం లో నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం క్షేత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం రేగొండ మండలం లో రూపిరెడ్డి పల్లి గ్రామం లో నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి విత్తన క్షేత్రాలలో క్షేత్ర దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందం మండల వ్యవసాయ అధికారులతో కలిసి చెన్నాపూర్ గ్రామాల్లోని రైతులకు చెందిన వరి పంటలో క్షేత్ర పర్యటనలో రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు రైతులకు వరి రకం వరంగల్- 962 గుణగణాల గురించి రైతులకు పంట క్షేత్రంలో శాస్త్రవేత్తలు వివరించారు. గ్రామాల్లో



ముఖ్యంగా రైతుల నుండి తోటి రైతులకు నాణ్యమైన విత్తనాల అందించాలని కోరారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని, క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న రైతులు తమ అభిప్రాయంతో మంచి దిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. వరంగల్-962 వరి రకం యొక్క గుణగణాలు చూసి హర్షం వ్యక్తం చేశారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా. హరి, డా. వెంకట రాజకుమార్, డా. ఓం ప్రకాష్, డాక్టర్ ప్రశాంత్, మండల వ్యవసాయ సారయ్య, ఏఈఓ ప్రశాంత్ తదితర గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**- వరంగల్ తూర్పు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి రాధిక**

**- జన్ శిక్షణ్ వారిచే గురుకుల డిగ్రీ కళాశాలలో స్వయం ఉపాధి శిక్షణా తరగతులు ప్రారంభం**

**వరంగల్ సిటీ, నవంబర్ 12(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ (వరంగల్ తూర్పు) కళాశాలలో విద్యార్థులకు జన్ శిక్షణ్ సంస్థాన్ స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం వరంగల్ వారి ఆధ్వర్యంలో ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్, ఆఫీసు అసిస్టెంట్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, బ్యూటీషియన్ ట్రైనింగ్ అనే నాలుగు కోర్సులను జన్ శిక్షణ్ సంస్థాన్ వారు ప్రారంభిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా వి.రాధిక తెలిపారు. బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ రాధిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఎం.డి ఖాజా మసియోద్దీన్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో అకడమిక్ విద్యతో పాటు స్వయం ఉపాధి రంగాలకు సంబంధించిన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనీ, స్వయం సమృద్ధిని సాధించేందుకు ఇవి దోహదపడతాయన్నారు. కోర్సు ప్రారంభించుటకు గాను అవసరమైన రికార్డ్ బుక్స్,



బ్యూటిషన్ కోర్స్ కు సంబంధించిన వస్తు సామాగ్రిని విద్యార్థులకు సంస్థ వారు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి భూక్య ప్రోగ్రామ్ ఆఫీసర్, పి రాజు అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్, కె.సుజిత్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు జె.సుప్రియ, అర్షియా అంజుమ్ రిసోర్స్ పర్సన్ లు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ప్రవంతి, కళాశాల స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. వీణ లతో పాటు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రమదేవి మహిళ ఎంఎసిఎస్ లో నిధుల దుర్వినియోగంపై కేసు నమోదు

**జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని రుద్రమదేవి మహిళ ఎంఎసిఎస్ లిమిటెడ్ లో జరిగిన నిధుల దుర్వినియోగం పై జనగామ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రర్ ఆఫ్ ఎంఎసిఎస్ కె. కోదండ రాములు ఇచ్చిన పిటిషన్ మేరకు సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్, సెక్రటరీ, ఉద్యోగులు, డైరెక్టర్ల మీద నిధుల దుర్వినియోగం, చీటింగ్ కేసును జనగామ పోలీసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో సుమారు 7,09,87,608 రూపాయలు మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు కోదండ రాములు తన పిటిషన్ లో పేర్కొన్నారు, ఈ వ్యవహారంలో మొత్తం 22 మంది పై కేసు నమోదు అయింది.

# నల్లబెల్లి మండలంలో వీధి జంతువుల బెడద

**భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు**





**నల్లబెల్లి /నవంబర్ 11( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలంలో గ్రామాల్లో వీధి కుక్కలు, కోతులు, పందులు, దోమల బెడద రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. గ్రామాలలో ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ జంతువులు స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకంగా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత లోపం, చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మేడపల్లి గ్రామంలో ఇటీవల వందలాది కోతుల గుంపు ఒక్కసారిగా గ్రామంలోకి చొరబడి ఇళ్ల పైకప్పులపై ఎగిరి పడుతూ వస్తువులను ధ్వంసం చేశాయి. పలువురు గ్రామస్తులను గాయపరిచిన ఘటనతో ప్రజల్లో భయాందోళనలు పెరిగాయి. అలాగే కొన్ని గ్రామాల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరిగి చిన్నారులను, వృద్ధులను వెంటాడుతున్నాయి. రాత్రివేళల్లో బయటికి రావడానికి ప్రజలు భయపడుతున్నారని చెబుతున్నారు.ఇంకా చెత్త నిల్వల ప్రాంతాల్లో పందులు తిరగడంతో గ్రామాల్లో పరిశుభ్రత లోపిస్తోంది. పందులు పొలాలు, ఇళ్ల పరిసరాలలో తిరిగి చెత్తను చిందరవందర చేసి దుర్వాసనకు కారణమవుతున్నాయి. అదే సమయంలో దోమల పెరుగుదల కారణంగా డెంగీ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు రావచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు.గ్రామాల్లో యువకులు, ప్రజలు పలుమార్లు పంచాయతీ, మండల అధికారులకు ఫిర్యాదులు చేసినా ఇప్పుడే చూస్తాం, చర్యలు తీసుకుంటాం అనే సమాధానాలు మాత్రమే లభించాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే సమస్య పరిష్కారానికి ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు చేపట్టలేదని వారు ఆరోపిస్తున్నారు.మేము అధికారులను పలుమార్లు కలిశాం. చిన్నారుల భద్రత కోసమే కాదు, గ్రామ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలి. ఇప్పుడే స్పందించకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది అని గ్రామస్థులు కోరుతున్నారు.తక్షణమే వీధికుక్కల నిర్మూలన, చెత్త సేకరణ, దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖలను కోరుతున్నారు, పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అంతిమయాత్రలో పాల్గొన్న

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి**



**నల్లబెల్లి/ నవంబర్ 12 ( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నానెబోయిన బిక్షపతి తమ్ముడు నానెబోయిన రాజయ్య (55) అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. బుధవారం గ్రామంలోని వారి నివాసం వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. మరణించిన రాజయ్యకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు గందే శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మురాల ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్య, మాజీ సర్పంచులు నానెబోయిన రాజారాం యాదవ్, నూనావత్ మగ్త్య, పాక్స్ డైరెక్టర్ మంద రాజిరెడ్డి, గ్రామ యువజన అధ్యక్షుడు కన్నెబోయిన దిలీప్, మండల యువజన ఉపాధ్యక్షుడు అనిశెట్టి వినోద్, తోట మొగిలి, రఘుసల లింగయ్యతో పాటు బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రొబెల్ మోడల్ పాఠశాలలో 3డీ స్పెసిటిక్ ని ప్లానిటోరియం షో

**ఉత్సాహంగా తిలకించిన విద్యార్థులు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్12:** గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో 3డీ స్పెసిటిక్ ని ప్లానిటోరియం షో ను బుధవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో తాత్కాలిక సెట్టింగ్ తో థియేటర్ ను ఏర్పాటు చేసి షో ని నిర్వహించారు ఇగ్లూ ఇల్లు ను పోలిన ఆకృతి లో 180 డిగ్రీల స్క్రీన్ ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకుత్రీడీ గ్లాస్ లను అందజేశారు. విశ్వంలో జరిగే మార్పులను గమనించినట్లుగా అనుభూతిని విద్యార్థులు ఆస్వాదించారు. విశ్వాన్ని చూసిన ఆనందాన్ని అనుభూతిని పొందారు ఈ షో ద్వారా పిల్లలు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదగడానికి పునాదిరాళు



ుగా ఉపయోగపడతాయని పిల్లలు సైన్స్ విశ్వం పై స్పేస్ పై అవగాహన అభిరుచి పెంపొందించవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమి సునీల్ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన

**కొడకండ్ల, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** రైతులకు చట్టాలు , హక్కులను చేరువ చేయటంలో భాగంగా లీప్స్ సంస్థ ఆధ్వర్యంలో, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ సారధ్యంలో చేపట్టిన సాగు న్యాయ యాత్ర లో భాగంగా బుధవారం కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూమిపై హక్కులను, న్యాయ సలహాలను భూమి సునీల్ రైతులకు వివరించారు. సందేహాల నివృత్తి కోసం ప్రతి శనివారం టీ శాట్ చానల్లో ప్రసారమయ్యే కార్యక్రమాన్ని వీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న. తహసిల్దార్ కోలా చంద్రమోహన్, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో బీసీ ఆక్రోశ సభ ను విజయవంతం చేయాలి

**42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలి**



**భూపాలపల్లిటౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 12:**
కామారెడ్డిలో నవంబర్ 15 వ తేదీన తలపెట్టిన బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయాలని బీసీ 42 శాతం రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలననీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కలిపాక రవి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ , అడ్డగట్ల శ్రీధర్, వంగపండ్ల రాజయ్య యాదవ్, కనుకం మల్లన్న, ముత్యాల రవికుమార్ నాయి, భిక్షపతి గౌడ్,మిరియాల మల్లన్న వడ్డెర సంఘం మండల అధ్యక్షులు,మంతెన రాకేష్, తిరుపతి రేణుకుంట్ల, మహేష్ ,శిలపాక హరీష్ ,మంత్రి రాజబాబు, కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజంలో బాలికలు పెరిగేందుకు వీలుగా ఉచిత సానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ చేయడం అభినందనీయం

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**గణపురం ప్రజాజ్యోతి నవంబర్12:**
ఆరోగ్యకరమైన సమాజంలో బాలికలు పెరిగేందుకు వీలుగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత సానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ చేయడం అభినందనీయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ లోని మహాత్మా జ్యోతిభాపులే బాలికల పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ స్వాభిమాన్ %–% మెన్స్ట్రుయల్ హైజీన్ అండ్ డిగ్నిటీ ఇనిషియేటివ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం, గౌరవం కోసం ప్రభుత్వం, సేవా సంస్థలు చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బాలికలకు, యువతులకు రుతుక్రమం ఒక సహజ శాస్త్రీయ ప్రక్రియ అని దాని గురించి సిగ్గు పడాల్సిన అవసరం లేదన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంచుకున్నప్పుడే బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని తెలిపారు. ప్రతి అమ్మాయి నమ్మకంగా ఎదగాలని, అవసరమైనప్పుడు వైద్య సలహాలు తీసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. స్కూల్ స్థాయిలోనే ఆరోగ్య జాగ్రత్తలు, హైజీన్ అలవాట్లుపెంపొందేలాఇలాంటికార్యక్రమాలు విస్తరించాలన్నారు. బాలికల కోసం సానిటరీ హైజీన్ కిట్ల పంపిణీ, అవగాహన వర్క్షాప్లు నిర్వహించినందుకు గివ్ ఫర్ సొసైటీ సభ్యులను అభినందించారు. అనంతరం విద్యార్థినిలకు సానిటరీ హైజీన్ కిట్లను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.




## రఘునాథపల్లి ఐకెపి కేంద్రంలో చనిపోయిన మామిడాల ఆగులు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**-సిఐటియు జనగాం జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు**

**రఘునాథపల్లి, నవంబర్12( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల కేంద్రంలో ఐకెపి సెంటర్ లో లారీ లోడు చేసుకుంటూ పని ఒత్తిడి తో హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయిన హమాలీ కార్మికుడు మామిడాల ఆగులు తండ్రి బక్కయ్య వయసు 50 సంవత్సరాలు భార్య రేణుక కొడుకు ఆదర్శ్ కూతురు ఉన్నారు చనిపోయిన ఆగులు కు ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అమాలి మండల నాయకులు కదారి ఆంజనేయులు, షాడ వెంకటయ్య, దేవర రమేష్, కదారి యాదగిరి, జలగం శీను, మహేందరు నరసయ్య, వీరస్వామి, కాజా సలీం, రాజు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్

**చెన్నారావుపేట నవంబర్ 12 ( ప్రజాజ్యోతి)**: బాధిత? కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు. కందిగడ్డ గ్రామ పంచాయతీ హౌసూల్ తండాలో తొణగురి వీరన్న తండ్రి హనుమంతు మరణించారు...విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుమారులు వీరన్న రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ కందిగడ్డ తండా మాజీ సర్పంచ్ క్రిష్ణ బాపునగర్ మాజీ సర్పంచులు



రాంచంద్ మెగ్యా బాపు నగర్ గ్రామ అధ్యక్షుడు బాధవత్ రాజేందర్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రవీందర్ జైన్ సింగ్ వెంకన్న బిచ్చ తదితరులు పాల్గొన్నారు..

# మాదక ద్రవ్యాల నివారణ పట్ల అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి)**: జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగం చేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలనిఅన్నారు. ప్రస్తుత విద్యార్థులు రేపటి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు, టీచర్లు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు వారసులుగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ట్రాన్స్పోర్ట్ శాఖలు రైల్వే బస్సు స్టాండ్స్ ఏరియా లను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరి కట్టవచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు




పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని స్కూల్స్ కాలేజీల లోని కూడా తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి. రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేద ధనిక తేడా లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**-భవిష్యత్తులో మంచి వైద్యులుగా నిలబడాలి -వరంగల్ ఎంపీ కడియం కావ్య**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి)**: పేద ధనిక తేడా లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని భవిష్యత్తులో మంచి వైద్యులుగా నిలబడాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు నిర్వహించిన వైట్ కోట్ సెర్మనీలో భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తాను కూడా వైద్య విద్యనభ్యసించి 8 సంవత్సరాలు పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ వైద్య సేవలకు మీ దగ్గరకు వచ్చే ప్రజలకు ప్రేమతో వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ ప్రాంతానికి వైద్య కళాశాల మణిహారమని మీరు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. సిన్సియర్ గా పని చేసి ప్రజలకు వ్యాధి తగ్గించి మంచి పేరున్న వైద్యులని పేరు సాధించాలని స్పష్టం చేశారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో మంచి అనుభవాన్ని పొంది ప్రత్యేక వైద్యులుగా నిలవాలని తెలిపారు. భూపాలపల్లి లో చదివామన్న మంచి పేరు కళాశాలకు, ఈ ప్రాంతానికి తీసుకురావాలని సూచించారు. సింగరేణి, కేటీపీపి సిఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత విద్య, వైద్య రంగాలకు కేటాయించాలని తెలిపారు. ఖనిజ సంపద ఇక్కడి నుండే వస్తుంది కాబట్టి విద్యా, వైద్య రంగాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలిపారు. 300 మంది విద్యార్థులు ఇక్కడ వైద్య విద్యను అభ్యసించడం పట్ల ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రతి వైద్య విద్యార్థికి వైట్ కోర్టు రావడం అనేది ఒక మదురమైన అనునభూతి అన్నారు. బాగా చదివి మంచి వైద్యులుగా తయారై పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, కేటీపిపీ సీఈ ప్రకాష్, వైద్య కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

**రైతు క్షేత్ర దినోత్సవంలో శాస్త్రవేత్తల వరి క్షేత్ర పర్యటన**




**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 12**: వ్యవసాయాభివృద్ధికి నాణ్యమైన విత్తనం ఎంత ముఖ్యమో రైతులకు అవగాహన కల్పించేందుకు,నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం పేరుతో రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామంలో రైతు క్షేత్ర దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తల బృందం రేగొండ మండల వ్యవసాయ అధికారులతో కలిసి రూపిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు బండారి దేవేందర్ వరి క్షేత్రాన్ని సందర్శించింది.ఈ పర్యటనలో రైతులకు "వరంగల్-962"అనే వరి రకం యొక్క గుణగణాలు, పంటకు అనుకూలమైన పద్ధతులు,సమయానుసారమైన ఎరువుల వాడకం,పీడక నియంత్రణ చర్యల గురించి శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా వివరించారు.రైతులు ఈ రకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పంట నిలువ, దిగుబడి, ధాన్యం నాణ్యత పరంగా ఈ రకం ఉత్తమమని శాస్త్రవేత్తలు తెలిపారు.అదే విధంగా గ్రామాల మధ్య రైతు–రైతు విత్తన మార్పిడి పద్ధతిని ప్రోత్సహించి, నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా రైతు ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు.రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వరంగల్-962 రకం పంట కేవలం అధిక దిగుబడినే కాకుండా వాతావరణ మార్పులకు కూడా తట్టుకునే శక్తి కలిగి ఉంది" అని పేర్కొన్నారు.శాస్త్రవేత్తలు రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తేనే పంట నష్టాలు తగ్గి, మంచి ఆదాయం సాధ్యమవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. హరి, డా. వెంకట రాజకుమార్, డా. ఓం ప్రకాష్, డా. ప్రశాంత్,మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, ఏఈఓ ప్రవళిక,అలాగే గ్రామ రైతులు గంజి రజనీకాంత్,పలు గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగాపురంలో ఎంపీడీవో పర్యటన

**ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం,డంపింగ్ యార్డ్, ప్రకృతి వనం పరిశీలన**



**ఖానాపూర్ నవంబర్ 12(ప్రజా జ్యోతి)**: ఖానాపూర్ మండలం రంగాపురంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత బుధవారం పర్యటించారు. ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తొలిసారి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం నిర్వహణను పరిశీలించారు. పాఠశాలలోని టాయిలెట్స్,పరిసరాల పరిశుభ్రత, భోజనశాల, ఆహార నాణ్యత తనిఖీ చేశారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్ వద్ద అపరిశుభ్రత ఉండకూడదని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి సూచించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టీ ఆర్ పి నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్12**:గణపురం మండలం బుర్రకాయల గూడెం వద్ద ప్రమాదం లో మరణించిన కేశపూర్ గ్రామం సర్వ రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కేశపూర్ గ్రామంలోని సర్వ రాకేష్ ఇటీవల ఒక ఆక్సిడెంట్ లో మరణించగా తొమ్మిదో రోజు కార్యక్రమానికి హాజరై వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదస్తు మధునయ్య దొడ్ల వాసు గండు కరుణాకర్ గ్రామ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాగారం చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

హసన్‌పర్తి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):హసన్‌పర్తి మండలం నాగారం గ్రామశివారులో విషాదం చోటుచేసుకుంది.



నాగారం గ్రామ చెరువులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం తేలియాడుతూ కనిపించింది. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రజక సంఘం స్మశానవాటిక సమీపంలోని చెరువులో స్థానికులు ఆ మృతదేహాన్ని గమనించారు. సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.పోలీసుల వివరాల ప్రకారం మృతుడు సుమారు 25 సంవత్సరాల వయస్సు కలిగి, నల్లగా ఉండి, ఎత్తు సుమారు 5 అడుగులు 6 అంగుళాలు. నలుపు రంగు జీన్స్ ప్యాంటు, నలుపు టీ షర్టు ధరించి ఉన్నాడు. చాతిపై "సంతోష్ కమల" అని టాటూ ఉండగా, కుడి చెయ్యి, మెడ ఎడమవైపు కూడా టాటూలు ఉన్నాయి. ఎడమ చెవిలో కమ్మ, మెడలో వెండి గొలుసు ధరించి ఉన్నాడు. దగ్గరలో చేపలు పట్టినట్లు గాలాలు, ఒక సంచిలో చేపలు లభ్యమయ్యాయి.ఈ మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయాలనీ హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ చెరాలుతెలిపారు. (సెల్: 87126 85124), ఎస్ఐ రవి (సెల్: 87126 85098).

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పోలీస్ పి. ఆర్. ఓ



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీపోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణశిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుని కుటుంబానికి గౌడ సంఘం చే ఆర్థిక చేయూత

రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 12:తోటి గీత కార్మికుడు అకాల మరణం చెందడంతో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతనందించి వారి



కుటుంబాన్ని పరామర్శించారు.రేగొండ మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గండి తిరుపతి గౌడ్ తండ్రి గండి కొమురయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించడంచగా బుధవారం వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేస్తూ రేగొండ గౌడ సంఘం తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని అందజేశారు.ఆపదలో ఉన్న తోటి గీతా కార్మికులకు ఆర్థికంగా చేతనందిస్తూ ఆదుకోవడంలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్ మృతుడి కుమారుడు తిరుపతి గౌడ్ కు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గీత కార్మికులు గండి శంకర్ గౌడ్, పోడేటి సుదర్శన్ గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, కత్తి శంకర్ గౌడ్, తడుక సతీష్ గౌడ్, కొండా మల్లయ్య గౌడ్, కొండా తిరుపతి గౌడ్, పాలకుర్తి శ్రీను గౌడ్, మోతపోతుల సంతోష్ గౌడ్, మాడగాని సమ్మయ్య గౌడ్, ఓరుగంటి తిరుపతి, గుండబోయిన శంకర్, పూజారి బిక్షపతి, మాడగాని సారయ్యగౌడ్, మాడగాని సురేష్ గౌడ్, గండ్రేడ్డి లింగారెడ్డి, మైస బిక్షపతి, మంతెన మొగిలి, ముస్కె రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ

**కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలు**

హనుమకొండ 11 నవంబర్ (ప్రజాజ్యోతి): అక్టోబర్ 1న జరగాల్సిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కొన్ని అనివార్య కారణాల వాయిదా అవ్వడంతో అట్టి దినోస్తవాన్ని నవంబర్ 19 న జరపాలని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంని పురస్కరించుకొని జిల్లా స్థాయి వయోవృద్ధుల వారోస్తవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉతర్వులు జారి చేయడం జరిగింది అట్టి వారోత్సవాలలో భాగంగా తేది 12 -11 -2025 రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ (రేవ్) పోస్టర్ లాంచింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. 12%%నవంబర్ నుండి నవంబర్ 19 వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని చెప్పడం జరిగింది తేది: 13-11-2025 న ఆక్టివ్ ఏజింగ్ అనే అంశం పై ఇస్కాన్ సంస్థ వారిచే అవగాహనా సదస్సు నిర్వహింప బడుతుంది.తేది: 14-11-2025 న వృద్ధాశ్రమాలలోని వయోవృద్ధుల క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు వాకతాన్ ర్యాలీతేది: 15-11-2025 న వాకతాన్ ర్యాలీ తల్లి దండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సుతేది: 17-11-2025 న తల్లి దండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ లకు తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై అవగాహన మరియు ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు తేది: 18-11-2025 న సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ లకు తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై అవగాహన మరియు ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సుతేది: 19-11-2025 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం తో ముగుస్తుందని శ్రీమతి జయంతి జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, వయోవ్రుధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ, హనుమకొండ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రోగ్రామ్లో అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ఆర్డీఓ రాథోర్ రమేష్ , రవికృష్ణ మరియు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు యుగెందర్,రవీందర్ గౌడ్, లక్ష్మి నారాయణ, శంకరయ్య, సంపత్, నర్సింహులు గారు వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది జిల్లాసంక్షేమ అధికారిమహిళ, శిశు, దివ్యా%శీ%గుల వయోవృద్ధ సంక్షేమశాఖ, హనుమకొండ.

## జేఎన్ఎస్ లో కొనసాగుతున్న ఆర్మీ రిక్రూట్ మెంట్

హనుమకొండ 11 నవంబర్ (ప్రజాజ్యోతి): హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిడిజి ( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై,డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో భాగంగా ఆర్మీ పరీక్షలో ఇంతకుముందే ఉత్తీర్ణత సాధించిన మూడు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఆర్మీ అధికారులు ఆర్మీలో ఎంపికకు వివిధ పరీక్షలను బుధవారం నిర్వహించారు.కుమురంభీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు 794 ఆర్మీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు కాగా జేఎన్ఎస్ లో నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపిక పరీక్షకు 623 హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు జిల్లాలకు చెందిన 623 మంది అభ్యర్థులకు ఆర్మీ అధికారులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్ పరీక్షలను నిర్వహించి అభ్యర్థుల ఎత్తు, బరువు, ఛాతీ ప్రమాణాలను కొలిచారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో



పాల్గొంటున్న అభ్యర్థులు నిర్ణీత సమయంలో పరుగును పూర్తి చేసేందుకు ఉత్సాహంగా పరిగెత్తుతున్నారు. ఆర్మీలో చేరడమే లక్ష్యంగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాగా మంగళవారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులకు బుధవారం మెడికల్ ఎగ్జామ్ నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలను పూర్తి చేసుకున్న పైలెట్ గ్రామం లింగాల

**లింగాలలో 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరు-జిల్లా కలెక్టర్ అధికారుల పర్యవేక్షణలో పనులు వేగవంతం**

రేగొండ ప్రజాజ్యోతి నవంబర్12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన నిరుపేదలకు వరంగా మారింది.రాష్ట్ర ప్రభుత్వం ముందుగాకొన్నినియోజకవర్గాల్లో పైలెట్ నియోజకవర్గంగా,కొన్ని నియోజకవర్గం లో మండలానికి ఒక పైలట్ గ్రామాన్ని ఎంపిక జరిగింది.అనంతరం దశలవారీగా అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి రేగొండ,గోరికొత్తపల్లి మండలలలో లింగాల,రామగుండాలపల్లె పైలట్ గ్రామాలుగా ఎంపికయ్యాయి.రేగొండ మండలం లింగాల గ్రామం పైరేట్ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హులైన 50 మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించడంతో 50 ఇళ్ళు మంజూరయ్యాయి.పైలెట్ గ్రామంగా ఎంపికైన లింగాల గ్రామంలో అధికారుల పర్యవేక్షణ హౌసింగ్ ఏఈ స్థానిక కార్యదర్శి లు గత మూడు నెలల కింద మార్కింగ్ ఇవ్వడంతో లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేశారు.లింగాల గ్రామాన్ని ఎమ్మెల్యే గండ్ర పైలట్ గ్రామంగా గుర్తించడంతో ఇల్ల నిర్మాణాలను వేగవంతం అయ్యేలా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారులతో కలిసి సందర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,స్థానిక ఎంపీడీవో



వెంకటేశ్వర్ రావు సందర్శిస్తూన్నారు.లింగాల గ్రామాన్ని హౌసింగ్ ఏఈ ప్రేమలత,స్థానిక పంచాయితీ కార్యదర్శి బొంపల్లి రాము పర్యవేక్షణలో లబ్ధిదారులను ఎప్పటికీ కలుస్తూ సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచన లు చేస్తున్నారు.లింగాల పైలెట్ గ్రామంలో 50 ఇల్లు మంజూరు కాగా 10 ఇంద్రమ్మ ఇల్ల పనులు పూర్తయి ప్రారంభానికి ఎదురుచూస్తుండగా,36 ఇల్లు స్లాబ్ లెవెల్ ప్లాస్టిక్ పనులు జరుగుతుండగా,మరో నాలుగు నిర్మాణాలు పూర్తి దశకు చేరువయ్యాయి.లింగాల పైలెట్ గ్రామాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో అధికారులతో పాటు స్థానిక కార్యదర్శి బొంపల్లి రాము,ఏ ఈ ప్రేమలత,కాంగ్రెస్ శ్రేణులు లబ్ధిదారులను ఎప్పటికప్పుడు కలుస్తూ నిర్మాణ పనులను చేసుకునేలా చూస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సకాలంలో బిల్లులు రావడంతో నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకుని గృహప్రవేశాలకు సిద్ధం అవుతున్నారు.